# దేవత ★

## కొసనం మహేశ్వరరావు

అమృత భాండంలో విషబిందువు, క్షీర సాగరంలో సుడిగాడ్పులు. జీవితం అన్నివిధాలా సుఖమయంగా సాగిపోతున్నా మధ్యలో ఏదో ఒక విపత్తు సంభవిస్తే సాధారణంగా ఆ జీవితం యథాపూర్వ స్థితిని పొందలేదు. పొందినా ఎక్కడో నూటికి, కోటికి ఒకటి.

జీవి ఎప్పుడూ సుఖాన్ని, ఆనందాన్ని కోరుకుంటాడు. అందుకొరకెన్నో కల్పనలు, ఆశలను కల్పించుకోవటం జరుగుతుంది. అవన్నీ నెరవేరినా మనస్సు ఆ ఆనందానికి, సుఖానికి ఆటంకంగా ఒక సమస్యను నిలుపుతుంది. దాన్ని ఏమిటిలే అని లెక్కచేయక త్రోసివేస్తే దాని ప్రభావం ఏమీ ఉండదు. దానిగురించి ఆలోచించి ఏమిటా అని బుర్రకు పని చెబితే ఒకోసారి తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది.

మధు, వసంతల జీవితం అలాగే అయింది. ఆమెను అతనిని మనసార ప్రేమించింది. అతను ఆమెను మనసారా ప్రేమించాడు. అనేక అవాంతరాల నెదుర్కొని మణిమాల పుణ్యమా అని చివరికి ఎలాగయితేనేమి దంపతులైనారు. తమను దంపతులుగా చేయటానికి అష్టకష్టాలనుభవించిన మణిమాల మీద ఆమెకు లేనిపోని అనుమానాలు, ఆమె అంటె అసలు గిట్టటమేలేదు. ఆమె కదో జటిల సమస్యగా నిలచింది.

మణిమాలపై వసంతకున్న అభిప్రాయాన్ని గమనించిన మధు ఒకనాడు వసంత నేకాంతంగా పిలిచి మణిమాలతో తనకున్న సంబంధ వివరాలన్నీ పూర్తిగా వివరించి చెప్పాడు.

"ఎంత! మణిమాల అంటె నీకంత ద్వేషం. ఆమె లేకపోతే మన ప్రేమ ఫలించేనా? అసలు నేనిపాటికి ఎంత దుస్థితిలో దురపిల్లే వాడినో గదా!

అమ్మా నాన్న బంధువులు, తల్లిదండ్రులు మంచివాళ్లయినా దూరంచేయాలనీ, నేను కటిక దరిద్రుడ్ననీ, నష్టం చేసినా అడిగేవారుండరనీ, నేనొంటరిగాచేలగట్లమీదంచివస్తుంటే, నలుగురు బలిష్టులగు పాలేర్లను నీకొరకు తాము త్రిప్పిన ఏడే ఆరోజు వెంటవేసుకొచ్చి నన్ను నిలబెట్టి "ఓరి వెధవా! మింగ మెతుకులేదు, షావుకార్ల అమ్మాయి కావలసివచ్చిందే, బుద్ధి తిన్నగా ఉండటానికి మేం మందు ఇస్తాము. మోహానికి ప్రేమలు ప్రేమ" అని కర్రలు చూపించారు.

నానోట మాట పెగలలేదు. ఏం అనాలో, ఏమంటే ఏం జరుగుతుందో అని భయపడిపోయాను. చివరికి ఆమె నేనూ ప్రేమించుకొన్నామని మాత్రం అనగలిగాను. అనడమే తడవుగా అలాగా అంటూ కర్రలతో రెండు దెబ్బలు బలంగా కొట్టారు. ఆ దెబ్బల మచ్చలే ఇవి అని వీపు చూపించాడు చొక్కా తీసి. నీకీ కథంతా ఇంతవరకూ తెలిసి ఉండదు. సమయం వచ్చింది కాబట్టి చెపుతున్నాను. చేస్తే బాధపడ్తావని ఇంతవరకూ ఈ విషయాన్ని నీతో ఎప్పుడూ చెప్పనే లేదు.

నేనా దెబ్బలతో స్పృహతప్పి పడిపోయాను. కొంతసేపటికి తెప్పరిల్లుకోగలిగాను. తరువాత వూర్లో అడుగు పెట్టటానికి సిగ్గూ, భయమూ, ఏహ్యమూ కలిగాయి. మెల్లగా రైలు స్టేషనుకు చేరుకోగలిగాను. చేతిలో చిల్లిగవ్వలేదు. ఎక్కడికి వెళ్ళాలో అనయినా యోచించగల స్థితిలో లేను. ఏదో రైలు వచ్చింది. టిక్కెట్టు లేదన్న విషయం కూడా లేకుండా పెట్టెలో కెక్కాను. అది సెకండ్‌క్లాస్ కంపార్టుమెంటు ఇద్దరో ముగ్గురో ఉన్నారు. నేనదేమీ సరిగా గమనించకుండానే ఖాళీ సీటులో పడిపోయాను. నన్ను నిద్రాదేవత ఆవరించింది. కొంతసేపటికి మెళుకువ వచ్చింది. ఆ పెట్టెలో ఒకే-ఒక స్త్రీమూర్తి కనిపించింది. కళ్ళు నులుముకుంటూ లేచి కూర్చుని వళ్ళు విరచుకొన్నాను. కొట్టిన దెబ్బలకు రక్తం చిమ్మి చొక్కా కైంది. ఆమె నన్ను చూచి కొంత భయపడింది. నా దుస్థితికి ఎందుకో విచుపు పొర్చుకొచ్చింది. కనులు ఆ శుష్కారితా లయినాయి. ఆమెకు భయంపోయి నామీద జాలి కలిగి "మీరెక్కడి వరకు ప్రయాణం" అని ప్రశ్నించింది.

నేనేమీ జవాబివ్వలేను. కన్నీరు తుడుచుకొన్నాను.

"ఎందుకలా బాధపడుతున్నారు? సాటి ప్రాణికి చెబితే చేతనయిన సహాయం చేయవచ్చును కదా!

'ఎక్కడికి వెళ్తున్నానో నాకే తెలియదు. భగవదేచ్ఛ" నేను ముక్తసరిగా జవాబిచ్చాను.

"నిరాశపడి మీరు చేయగలిగేదేమిటి? కర్తవ్యాన్ని యోచించాలిగాని." ఆమె సాంత్వన భావంతో అన్నది.

"అవును.... అవును...." నేనేమీ అంతకు మించి జవాబివ్వలేకపోయాను.

కొంచెంసేపు మా మధ్య మౌనం నిలయమైంది. రైలు, గాలి సముద్రంలో చేపలాగా ఈదుకుపోతున్నది. గాని అలలు కొంత హాయిని కల్గిస్తున్నాయి. అప్పుడే ఉదయాద్రినుండి తొంగిచూస్తున్న కృష్ణపక్ష విదియ చందమామ వలెని చంద్రిమను లోకం మీదకు వదులుతున్నాడు. రైలు ఆగింది. ఏదో స్టేషను అది. తిరిగి బయలుదేరింది. మా పెట్టెలోకి టిక్కెట్టు కలెక్టరు ఎక్కాడు. ముందు ఆమెను టిక్కెట్టు అడిగాడు. ఆమె ఇచ్చింది. అతను చూచి తిరిగి ఆమె కిచ్చాడు. నాకేం పాలుపోయింది కాదు. నా దగ్గరకొచ్చాడతను. చేయి చాపాడు. నేను గుడ్లప్పగించాను. "అలా చూస్తారేం టిక్కెటివ్వ" నాదగ్గర టిక్కెట్టు లేదన్న సంగతి నా వేషాన్ని, వాలకాన్ని చూచి గమనించి "దర్జాగా సెకండ్‌క్లాస్‌లో ఎక్కి కూర్చొన్నా.... మధ్యలోనే ఆమె అడ్డువచ్చి "మిస్టర్ అనవసరంగా మాట్లాడకు బెజవాడకు ఒక టిక్కెట్టు వ్రాయి" అంటూ డబ్బు ఇచ్చింది. టి. సి. నిర్ఘాంతపోయి సంబాళించుకొని టిక్కెట్టు వ్రాసి ఇచ్చాడు.

ఆమె అంటే నాకు మంచి అభిప్రాయం ఏర్పడింది.ఒంటరి స్త్రీ ఒక ఒంటరి పురుషుని పట్ల ధైర్యంగా చూపించుచున్న దయ. అలా దయ చూపించటంకూడా అంత తేలికయిన పని కాదు. భగవంతునికి ఒకసారి నమస్కరించాను. ఆమెను పరీక్షగా చూశాను. అంత ఎక్కువ వయస్సేమీ ఉండదు.25వరకూఉంటుందనుకున్నాను. అందానికేమీ తక్కువలేదు. ఆకర్షవంతంగా ఉన్నాయి. ఆమె కళ్ళల్లోకి చూస్తుంటే నాకు అభయం దొరికినంత ఆనందం కలిగింది. నా పాలిటి రక్షగా చరించాయి ఆమె చూపులు.

రైలు ఆగింది. టిక్కెట్టు కలెక్టరు వెళ్ళాడు. మళ్ళీ రైలు కదలింది.

ఇంకొకరి ముందు, ఆమె చేసిన ఉపకారానికి సంతోషాన్ని వెలిబుచ్చటానికి అభిమానం అడ్డొచ్చింది. టి. సి. వెళ్ళారు కాబట్టి "మీరు చేసిన సహకారాన్ని జీవితంలో మరువలేను" అన్నాను

"మనమాత్రం పరస్పరం సహకారం చేసుకోలేకపోతే మన సభ్యతకు నైతిక విలువలు ఏముంటాయి.అది నా విద్యుక్త ధర్మం."అంతే ఇందులో నేను చేసిన ఘనకార్యమేమీ లేదు. "ఆమె మామూలుగానే అన్నది. నా వీపును చూసింది. "అయ్యో ఏమిటిది?అంటూ లేచిచేతిరుమాలును తడిపి దెబ్బలు తగిలినచోట చెమ్మరికిన రక్తాన్ని తుడిచింది."మీకు ఎంతైనా పుణ్యముంటుంది చెప్పండి అసలు మీరెందుకింత బాధలోఉన్నారో, ఆమె ప్రాథేయ పూర్వకంగా మోహాన్ని తన వైపుకు తిప్పుకొన్నది. చిందరవందరైన జుత్తును సరిచేసింది.

"మీకెందుకు నాపై ఇంతజాలి, నేనెవర్నో కూడా తెలియదే మీమంచితనంతో నన్నుక్కిరిబిక్కిరి చేస్తున్నారు.' నేనన్నాను.

ఆమె అమృత వర్షాన్ని కురిపిస్తున్నంత హాయిగా చూస్తూ ఉండి పోయింది.

"మీ అడ్రసు చెబితే" ఆమె అందుకొని" కాస్తకాఫీ తీసుకోండి కొంత మనసు కుదుట పడుతుంది" అని ఫ్లాస్కు తీసి కాఫీపోసి నాకిచ్చింది. కాఫీ త్రాగాను. ఆమె తిరిగి నాజీవితవివరాలు చెప్ప మని కోరింది.

నేను ఏమీ చెప్పలేకుండా ఉండలేకపోయాను. నేను బి. యే. ఫస్టుక్లాసులో ప్యాసయినట్లూ, మాకుటుంబ సరిస్థితి అంత చెప్పుకోతగ్గదికాదనీ ఈవివరాలన్నీ చెప్పాను. మన ప్రేమ కథను చెప్ప టానికి బిడియపడ్డాను. ఉద్యోగం దొరక్క బాధ పడుతున్నానని చెప్పాను.

"ఆమె ఎదురు ప్రశ్నవేసింది."అంతాసరే గానీ ఈ దెబ్బలేమిటి" అని రెట్టించి అడిగింది.

"తరువాత అవకాశమొచ్చినపుడు చెప్తా నన్నాను."

సరే నన్నది.

బెజవాడ స్టేషనులో రైలాగింది. మీకిక్కడ బంధువులెవరైనా ఉన్నారా" ఆమె అడిగింది.

"ఎవరూ లేరని" చెప్పాను.

"మాఇంటికి రావటానికి మీకేమీ అభ్యంతరం లేకపోతే రావచ్చు"నన్నది.

"మీ ఇంట్లోవారేమనుకొంటారు?" నేను భయంగా అన్నాను.

ఆమె నీరసంగా నవ్వింది "ఎవ్వరూ లేరు. నేనొక్కదానినే ఉంటున్నాను. ఏం భయపడవలసిన అవసరంలేదు" అన్నది.

ఆమె అలాఅంటే నాకత్యంతాశ్చర్యం కలిగింది. "మీభర్త —" నే నంటుండగనే మధ్యలో అడ్డువచ్చి "ఎవ్వరూలేరనిచెప్పలా"మొహం ఒక్క సారిగా వివర్ణమైంది.

ఆమె మొహాన్ని చూడలేకపోయాను. ఎందు కన్నానా అని నాలుకను కరచుకున్నాను. ఆమెతో వెళ్లనా, వద్దా అని ఆలోచించాను. చేతిలో చిల్లిగవ్వ లేదు. నా అన్నవారెవ్వరూ లేనిచోటు. చివరికి ఆమె యింటికి వెళ్లటానికే నిర్ణయించుకున్నాను. ఆమె సామాన్లు కూలీ కెత్తించింది. రిక్షాలో ఆమె ఇంటికి వెళ్లాము. అదే యా ఇల్లు.

అప్పటికి రాత్రిషుమారు 9 గంటల సమయ మయింది. స్టౌవెలిగించి ఒక అరగంటలో కల్లా వంట తయారుచేసింది. స్నానాలు ముగించి భోజనాలు చేశాము.

నేనూరుకోలేకపోయాను "ఇది అద్దె ఇల్లా"అని అడిగాను,"కాదు నాతల్లి దండ్రులు నాకొరకొదిలి పోయినదిదొక్కటే" ఆమె జవాబిచ్చింది బరువుగా శ్వాసవదులుతూ.

"మరయితే అన్నదమ్ములుగానీ........."

మధ్యలోనే అందుకొని"గానీ అక్కచెల్లెళ్లు గానీ లేరు. నన్నింక అడిగి బాధించకండి. బాధ గొన్నదామె.

"అలా అనకు...నన్ను ఆప్తుడ్నిగా భావించు. నాకంతకంటె కావలసినదేముంది. నా కష్టాల్లో పాలు పంచుకొన్న నీకు నేను చేయగలిగిన ఉప కారం చేస్తాను. నాకు అంతకంటే మహదానంద మేముంటుంది. నీబాధ లేమిటో తెలుసు కొని పరిష్కారమార్గం చూడవలసిన భారం నాకు ఉన్నది"

నేను అత్యంతవాత్సల్యంతో అడిగాను.

ఆమె కనుకొనలనుండి అశ్రువులు రాలినవి. మొహం చేతులతో కప్పుకొంది. "ప్రశాంతంలో కోలాహలాన్ని రేకెత్తించారు. మానినగాయాన్ని రేపారు. అందుకనేనా మిమ్మల్ని నా ఆతిథ్యాన్ని స్వీక రించమని కోరింది చెప్పండి ?"

నేనామె వేదనను చూడలేక పోయాను.ఆమె కన్నీరు తుడిచి లాలనగా"కాదు.నిన్ను బాధించటం నాకిష్టంలేదు. మరీ అంత చెప్పకూడని విషయ మైతే చెప్ప నవసరంలేదు. క్షమించు బాధ కలి గించినందుకు" అని నేను మరో గదిలోనికి వెళ్లి పడుకొన్నాను. ఆమె వెక్కివెక్కి ఏడవటం కొంతసేపు వినవచ్చింది.నాకెప్పుడు నిద్రపట్టిందో తెలీదు.

మరునాటి ఉదయం ఆమె పిలుపుతో మెలు కువ వచ్చింది. వళ్ళంతా పచ్చి పుండులా వుంది. అటు, యిటూ కదలలేక పోయాను. వళ్ళంతా పెనంలా కాలిపోతున్నది. నన్ను చూడగానే ఆమెకు అర్థమయినట్లుంది. చేయినుదుటిపై వేసి చూసి, "అమ్మో, తీవ్రంగా వుందే జ్వరం. డాక్టర్ను పిలుస్తా"నని"చరచరావెళ్ళి కొంతసేపటికి డాక్టర్ని వెంట తీసుకొచ్చింది. డాక్టరు ఇంజ క్షను యిచ్చి మందుకు చీటీ యిచ్చాడు.

నాకు పూర్తి స్వస్థత నాలుగైదు రోజులకు గానీ చేకూరలేదు. ఈ నాలుగైదు రోజులలో ఆమె నా కొనర్చిన సేవా శుశ్రూషలు నేను ఎన్న టికీ మరువలేను. ఆమెముందు నేను ఒక పిల్ల వాడ్ని అయిపోయాను.

ఆ నాలుగయిదు రోజులలోనూ, ఆమె బి.ఎ., బి. ఇడి., అనీ, అధ్యాపకురాలుగా పనిచేస్తున్న దనీ తెలుసుకున్నాను.

నా కేదయినా మంచి ఉద్యోగం సంపాదించ డానికి అనేక ఆలోచనలు చేసి, నా చేత ఆ మంచం మీదనుంచే దాదాపు అరడజను ఉద్యోగపు ధర ఖాస్తులపై సంతకాలు చేయించి పంపించింది.

సత్సంకల్పం ఎప్పుడూ సిద్ధిస్తుందనడానికి ఇదే నిదర్శనం. ఆమె ప్రేరణ ఫలితంగానే నాకు పదిరోజులు తిరక్కుండానే నూట యాభై రూపాయల జీతంతో ఒక వుద్యోగపు వుత్తరువు వచ్చింది.

నా జీవితంకో బాట ఏర్పడింది. ఉద్యోగంలో ప్రవేశించాను. ఆ పదిరోజులలో ఆమెకూ నాకూ మధ్య సన్నిహితత్వం మరింత దగ్గరయింది. సమయం, అవకాశం చిక్కినప్పుడల్లా, ఆమె జీవిత రహస్యాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నిం చాను.

ఆమె, ప్రసాదు, ప్రేమించుకున్నారు. ప్రసాదు ఉన్నత కుటుంబీకుడు. బాగా డబ్బు వున్నవారి కొడుకు. తల్లిదండ్రులు, బంధువుల బెదిరింపు లకు ఆదిలింపులకుజడిసి, ఆస్తిదక్కదనేభయంతో ఆమెను వదలి తల్లిదండ్రుల యిష్టానుసా రంతో మరొకామెతో వివాహం చేసుకున్నాడు. అంతలో ఆమె తల్లిదండ్రులు కూడా దూర మయ్యారు.ఒకరితరువాతఒకరుగా.తల్లిదండ్రులు దూరం కావడంతో ఆమె ఏకాకి అయింది బంధువు లందరూ ఆమెను పెలటాగా చీత్కరించారు. ఒకరూ ఆమె ఆలనా, పాలనా చూసిన పాపానపోలేదు. చదువుకున్నది కాబట్టి ఉద్యోగంలో చేరి తన జీవితాన్ని ఒకరితో సంబంధం లేకుండా సాగించుకుంటూంది.

నెలరోజులు గడిచాయి. "వసంతా! నీ కేమీ అపోహ వద్దని మాటయిస్తే తరువాతి కథ చెప్తాను. బహుశా ఆమె నీపాటికే బాగా అర్థం చేసుకుని వుంటావు". మధు చెప్పడం ఆపాడు.

వసంత చెప్పినదంతా జాగ్రత్తగా విన్నది. "చెప్పండి! ఆ మాత్రం తెలియదా! ఎందుకు అపోహ పడటం, చెప్పండి, " అమాయకంగా అడి గింది.

"కాదు, వట్టు వేయాలి" మధు అన్నాడు.

"అలాగే!" వసంత అన్నది.

మధు మళ్ళీ చెప్పటం ప్రారంభించాడు. "నెల రోజులు గడిచాయి. నేను ఉద్యోగంలో ప్రవేశిం చాక, నీవు నాకు ప్రతిరోజూ గుర్తొచ్చే దానివి. నిన్ను ఎన్ని విధాలా బాధపెడుతున్నారో మీ వాళ్ళు అని ఆందోళన పడేవాడిని. ఒకవంక మనివాళ్లకు నేనంటే క్రమ క్రమంగా ఆశ కలుగుతోంది. ఆమె వేషంలో రోజురోజుకూ మార్పు కన్పించేది. ఇంకో విషయం చెప్పటం మరిచాను. ఇరుగు పొరుగు వారికీ ఎరుగున్న వారికీ ఆమె నన్ను వాళ్ళ దగ్గర బంధువని పరిచయంచేస్తూ వచ్చింది. హేళన చేసేవారు చేయక పోలేదు. నేను కొంచెం బాధపడినా, ఆమె అవేమీ తనవి కాదన్నట్లుగా దులిపి వేసేది.

నేను నీకు ఎప్పటి కప్పుడు వుత్తరం వ్రాద్దా మను కుంటూనే మీవాళ్ళకు తెలిస్తే ఏం జరుగు తుందోనని భయపడి వూరుకునే వాడ్ని. చివరికి ఒక రోజున సాహసించి నా క్షేమసమాచారాలతో జాబు వ్రాశాను నీకు గుర్తుంది కదూ!

మే మిరువురం కలిసి, సినిమాలకూ, ఉద్యాన వనాలకూ, తరుచు వెళ్లేవారము. ఆమె ఎప్పుడూ నావంక దేనినో నానుంచి ఆశిస్తున్నట్లుగా చూసేది. నేను మాటల్లో దించి, ఆమెను మరల్చ డానికి ప్రయత్నం చేసేవాడిని.

ఒకరోజున పార్కులో కూర్చున్నాము. "నే నెలా వుంటాను" అడిగింది, ఆమె మందస్మితం చేస్తూ మృదువుగా.

"నీకేం? అప్సరసలా వుంటావు" నే నన్నాను.

"నిజంగానా! ఆమె రెండు చేతులతో కళ్ళు మూసుకుని తల వంచేసుకుంది. ఏదో ఏదో మధురానుభూతి అందుకున్న దానిలాగే. ఆరోజు నుండి ఆమెలో మరింత మార్పు కనబడింది. నన్ను చూసినప్పుడు సిగ్గుపడుతున్నట్లుగా వుండేది.

నేను వ్రాసిన ఉత్తరానికి నీ వద్దనుండి జవాబు వచ్చింది. సాయంత్రం నేను వచ్చేసరికి "నీ నాకో ఉత్తరం వచ్చింది. నేను చదువవచ్చునా" అన్నది. 'సరే' నన్నాను నేను. కానీ నాలుక కరుచుకున్నాను.

ఆమె కవరు చించి, బిగ్గరగా చదువబోయి మొదటి వరుస చదువగానే ఉత్తరాన్ని నా మీదకు విసిరి చరచరా మరో గదిలోకి వెళ్ళింది. ఆమె ఆ క్షణంలో చూచినప్పుడు నా మనఃస్థితి ఎలా ఉన్నదో ఇప్పుడు వివరించి చెప్పలేను.

ఆ మరునాడు ఆఫీసుకు నేవెళ్ళేవరకు నాతో ఒక్కమాట కూడా మాట్లాడలేదు. ఆమె ఆ రాత్రి నిద్రపోయినట్లేలేదు. మొహంమీద కన్నీటి చారలు, శోకమూర్తిలా నన్ను ద్రవీభూతుడ్ని చేసింది. నాకు కాళ్లాడ లేదు. ఆశ పూర్తిగా నాకు అవగతమైంది. జీవితంలో రెండోదెబ్బ. మొదటి దెబ్బకే ఎంతోశిథిలమై తిరిగి కొంత చక్కబరచుకొని జీవంపుంజు కొంటూంటే అంతలోనే మరోతీవ్రఘాతం. నేను మన్ప్రేమ విషయాన్ని మొదట్లోనే ఆమెతో చెప్పి ఉన్నట్లయితే ఆమె అంతబాధ పడేదికాదు.

నీవు వ్రాసిన ఉత్తరం చదివాక నీపైనాకు కొంత ఆశ సడలింది. మీవాళ్ళు కలవారనీ, మనసంబంధం దురూహ్యమనీ అనిపించింది. ఆమె స్థితిచూచి కొంత ఆమెవైపుకే మొగ్గాను. నాకు మరవలేని సహాయం చేసిన ఆమె కోరికలను ఆశను సఫలీకృతమొనర్చడం నాకనీస విద్యుక్త ధర్మమనీ నాకనిపించింది. అందుకనే నీ ఉత్త రానికి వెంటనే జవాబు వ్రాయలేకపోయాను. తిరిగి నీవే మరోఉత్తరం వ్రాశావు. ఎలాగయినా నన్ను తీసుకు వెళ్లమనీ, రిజిష్టరుపెండ్లి చేసుకొందామనీ ఈ ఉత్తరం కూడా ముందు ఆమె చేతిలో వెళ్లింది. ఆ ఉత్తరాన్ని పూర్తిగా చదివే వాకిచ్చింది.


"ఈ విషయాన్ని నాతో ఇంతకు ముందు ఎప్పుడూ చెప్పలేదే ?" ఆమె ప్రశ్నించింది.

"ప్రయోజనం ఉండదనీ, ఆమెకూ, నాకూ వివాహం కలలో సంగతిగా తోచటం వల్లనే చెప్పలేక పోయానని, తరువాత మీవాళ్ళు మనపట్ల చూపుతున్న వైఖరి, వారు నాకు చేసిన సన్మాన మానావమాల విషయాలు వివరించాను.

నామనసులో కలిగిన భావాన్నిగూడా ఆమెకు స్పష్టంగా చెప్పాను. నాపట్ల ఆమె చూపుతున్న వైఖరి నాకో కొత్తబాట చూపుతున్నట్లయింది. ఉన్నమాట చెప్తున్నా. ఆమెతో నాజీవితం సుఖ ప్రదంగా ఏబాదర బందీ లేకుండా గడుస్తుందన్న ఆశ నాకు కలిగినది. భవిష్యత్తు స్వర్గసీమలోలా అనిపించింది. నిన్నా ఆమెనూ పోల్చిచూసు కుంటే నామనసు ఆమెవైపుకే మొగ్గింది.

"అది మంచిది కాదు మధూ! నేను పెద్దదాన్ని. నాకు అనుభవం ఉంది. ఆమె చాలా బాధపడుతుంది. మీ వివాహానికి నాశాయ శక్తులా ప్రయత్నిస్తాను" ఆమె గాద్గదికంగా అంది.

"నన్ను క్షమించు. నీవు సామాన్య స్త్రీవి



చెట్టుదాటి, పుట్టదాటి —డి. వి. యస్. మూర్తి

కావు, దేవతవు. ఒకరికోరకు నీసర్వస్వాన్నీ కూడా త్యాగం చేయటానికి వెనుదీయని త్యాగమూర్తివి. నీ ఋణం ఎలా తీర్చుకోను. నేను ఆమెను దగ్గరగా తీసుకొని కారుతున్న కన్నీటిని తుడిచాను ఆమె మరింత బావురుమంది. "మధూ"—అని నన్ను గట్టిగా కవుగలించుకొంది.

ఏమిటీ విహ్వలత? ఏమిటీ ద్వంద్వపోరాటం? నన్నాదరించి నాకు సహాయ మొనర్చినామె సహజ వాంఛలను, కోర్కెలను, సమూలంగా నాశన మొనర్చానా అనిపించింది. ఆమె పడుతున్న వ్యధను, బాధను చూడలేకపోయాను. నీకు ఉత్తరం ఎందుకు వ్రాశానా అని నేను విచారించాను. నేను ఉత్తరం వ్రాసి ఉండకపోతే నీవె లాగూ వ్రాసేదానవుకాదు. నేను శిథిల హృదయానికి నూతనజీవం పోసేవాడిని అనుకొన్నాను. ఆమెను చూచి నేర్చుకోవలసినవి చాలా ఉన్నాయి నీకు.

ఆమె ఆ వారంరోజుల్లోనూ చిక్కిసగమైంది. నాకు చాలా భయమేసింది. స్కూలుకు కూడా సెలవు పెట్టింది. ఒకనాడు నాకు తెలియకుండా నీకు ఉత్తరం వ్రాసింది. ఆ ప్రకారం నీవు వచ్చేశావు. నిన్ను స్టేషను నుంచి తీసుకువచ్చింది. గుర్తుందికదూ! ఆ మరునాడే ఆమె తన చేత మీదుగానే మన వివాహం జరిపించింది. నీకొరకు మణిమాల చేసిన త్యాగం చూశావా. నిజంగా ఆమె దేవత అనే చెప్పుకోవాలి. నీకు ఆమెచేసిన సహాయానికి నీవు బదులెప్పుడు తీర్చుకొంటావు. పైగా ఆమెపట్ల నీవిలా ప్రవర్తించటం అంత మంచిది కాదు. జాగ్రత్త" మధు హెచ్చరించి బయటకు వెళ్లిపోయాడు.

అనాథాశ్రమం ప్రశాంతంగా ఉంది.

కానీ వసంతకు వీరిరువురిపైనా అనుమానం రోజురోజుకీ పెరిగిపోతున్నది.

మధు ఆమెతో ఎప్పుడన్నా నవ్వుతూ మాట్లా

దాదా! ఇంకేముంది? వసంత హృదయంలో మంటలు ప్రారంభమయ్యేది.

నెలరోజులు దొరలిపోయాయి.

వసంత హృదయం పచ్చిపుండయి కూర్చుంది. మణిమాలను గానీ, మధుని గానీ ఆమె పూర్తిగా అర్థం చేసుకోలేకపోవటం వల్లనే ఆమె అలా అయిపోవటానికి కారణం.

మణిమాలకు కాస్త సంతోషం, తృప్తి కలుగడంవల్ల మనిషికాస్త తిరిగి పుంజుకోగలిగింది. వసంతను ఎంతో ప్రేమతో చెల్లెలిని చూసినట్లు చూసుకొనేది. అలాంటి ఆమె పై వసంత కనుమానం. తనకేదో అన్యాయం తప్పక జరిగి తీరుతుంది ఎప్పుడో ఒకప్పుడన్న అనుమాన పిశాచం.

ఆ రోజు మణిమాల స్కూలు నుంచి చాలా త్వరగా ఇంటికి వచ్చేసింది జ్వరం వచ్చినందువల్ల. వచ్చి వసంతను పిలిచింది. రెండు మూడు సార్లు. జవాబులేదు. తన గదిలో కెళ్లబోతూ గుమ్మం తగిలి పడిపోయింది. వసంతా! అని నీరసంగా పిలిచింది. వసంత పరుగెత్తుకొంటూ వచ్చింది. ఆమెను చూచి మొదట అయ్యో అనుకొన్నా మరుక్షణంలో తన అనుమాన పిశాచి ఆమెను ప్రశ్న వేసినట్లయింది. ఆమె అలా అయిందని దేనికిందుకు బాధ. ఏదోవిధంగా మామధ్యనుండి ఆమెపోతే విగ్రహమొక స్వర ... ఇకనీవానే. ఎదురుప్రశ్న వేసేధైర్యం వసంతకు లేకపోయింది. ఏమీ ఆలోచించలేని ... ఆమెనావహించింది.

వసంత మణిమాలను చూచి ఒకసారి నవ్వింది. అస్పష్టంగా ఆ నవ్వును మణిమాల గ్రహించ గలిగింది.

మణిమాల వసంతకున్న భావాల్ని అర్థం చేసుకొన్నా పొరపడుతున్నానేమోఅన్న సందేహంతో తిరిగి ఆ విషయాన్ని గురించి యోచించేదే కాదు. ఇంతకు పూర్వం నేడు వసంత మణిమాలకు బాగా అర్థమయింది. ఆమె తూష్ణీంభావము, తనబాధను చూచి ఆమె నవ్వుకోవటం మణిమాల హృదయంపై సమ్మెటపోట్లు పెట్టినట్లయింది. ఆమె ముఖంలో గత్యంతరం లేక చేస్తున్నానన్నభావం స్పష్టంగా మణిమాల చూడగలిగింది.

"బాగా దెబ్బ తగిలిందే?" అని గుడ్డ, నీళ్ళు తెచ్చి తుడవటం మొదలు పెట్టింది. ఇంతలో మధు వచ్చి మణిమాలను చూచి గాభరా పడి పోయాడు. "వెంటనే నాకు కబురెందుకు చేయలేదు??" వసంతను ప్రశ్నించాడు.

ఆమె మౌనం వహించి, పూరుకుంది.

మధు మణిమాలను పలుకరించి, చరచరా డాక్టరు దగ్గరకు వెళ్ళాడు.

వసంత మనస్సు తుఫానులో నట్టనడిసంద్రాన చిక్కువడి కొట్టుకుంటున్న పడవలా వుంది.

మధు డాక్టర్ను తీసుకు వచ్చాడు. ఇంజక్షనిచ్చారు. మందుకు రమ్మన్నాడు, మధును.

వసంతకు మణిమాల తమ మధ్య వుండకూడదసలు అనే విషయం గట్టిగా పట్టుకుంది. ఆమె ఏవిధంగానైనా తమ మధ్యనుండి దూరం కావాలి. ఆమె వాంఛ అదే! తన మధుకు ఆమె కనపడకూడదు.

వారంరోజులు గడిచాయి. మణిమాల కోలుకోలేదు. సరికదా, మరింత అధ్వాన్నస్థితికి దిగజారి పోయింది. రోజురోజుకూ దిగజారినీరసించి పోతున్నది. వసంత కామె అలాఅవుతున్నదన్న విచారం ఎక్కడా లేదు. ఆమెకు సేవా శుశ్రూషలు చేయడంలో శ్రద్ధ తీసుకోవడమే లేదు. ఇది గ్రహించి మధు ఆఫీసుకు సెలవుపెట్టి ఇంటిదగ్గరే వుంటూ, తనకు చేతనయిన ఉపచారాలు చేస్తున్నాడు. మధుకూడా చిక్కి సగమయినాడు.

వసంత అప్పుడప్పుడూ మీరు రెండు కిలాయిదవుతారు? బాగుపడమంటుందేమిటి? ముందు మీ ఆరోగ్యం చూచుకోండని హెచ్చరిస్తూ వచ్చింది కూడా.

మణిమాల వసంత మనస్తత్వాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంది. ఇక తను బ్రతుకకూడదనుకుంది. బ్రతికి ప్రయోజనం? హాయిగా వుండే దంపతుల మధ్య తనో కంచుగోడలా వుంది. అలాగే మంచంమీద తీసుకుని ప్రాణం విడవటం ఉత్తమంగా భావించింది. తనను తీసుకు వెళ్ళమని భగవంతుని ప్రార్థించింది.

క్రమ క్రమంగా మణిమాల నీరసించి పోతున్నది. వసంత సంతోషంతో ఉబ్బిపోతున్నది. మధు నేత్రాలు ఎప్పుడూ అశ్రువులను స్రవింప చేస్తున్నాయి.

మణిమాలమధునుఅతనుఏడుస్తున్నప్పుడల్లా ఓదార్చేది. "నా కేం భయంలేదు. నేను బ్రతకటం కన్నా చావడమే ఉత్తమం. నేను చనిపోయినా నిన్నుమాత్రం మరువను. మరుజన్మలోనైనా ... అని మధు కళ్ళనీళ్ళు తుడిచేది.

"మధూ! ఒక మాట యివ్వు. వసంతతో ఏ పొరపొచ్చమూ లేకుండా హాయిగా వుంటానని మాట యివ్వు. నిన్ను చివరి సారిగా కోరేది అదే. నీవు సరేనంటే చాలు. నాకు ఎప్పుడూ పొందలేని తృప్తి కలుగుతూంది. హాయిగా కన్నుమూస్తాను.

వసంతకూడా ఆ సమయాన అక్కడకువచ్చింది. ఆమె మనస్సు ఆమె ఆ మాటలకు ద్రవీభూతమయింది. అప్రయత్నంగా కన్నీరు కార్చింది. మధును, మణిమాలను చూడలేక పోయింది. తను చేయకూడని అపరాధ మేదో చేసినట్లు ఒప్పుకుని శిక్షకొరకు ఎదురు చూస్తున్న ఖైదీలా నిలబడి పోయింది. మణిమాల వసంతను పిలిపించి దగ్గరగా రమ్మని. ఆ పిలుపులో ఎంతో వాత్సల్యం వుంది.

వసంత ఉన్నట్లుండి "నన్నుక్షమించుఅక్కా నేను అపోహపడ్డాను. బంగారంలాంటి నిన్ను చేజేతులాదూరం చేసుకున్నాను. క్షమించుమాలా క్షమించు. లేకపోతే తల పగులకొట్టుకు చస్తాను అని ఆమె వాళ్ళ వద్దకువెళ్ళి గట్టిగా పట్టుకుని తలకద్దుకుంది.

"ఇందులో క్షమించడాని కేముంది? నా బ్రతుకు యిలా ముగియవలసివున్నది. ఇందులో నీ కేమీ బాధపడవలసిన పని లేదు." మణిమాల ఒక్కసారిగా లేచి వసంత తల నిమురుతూ అన్నది.

మధు శోకమూర్తిలా రెప్ప వేయకుండా చూస్తూ వుండిపోయాడు.

మణిమాల శాశ్వతంగా కన్ను మూసింది.

వసంత మధులు బావురు మన్నారు.

వైభవోపేతంగా అంత్యక్రియలు జరిగాయి.

మణిమాల చిత్రపటమొకదానిని వ్రాయించి గదిలోనే చిన్నమంటపం ఒకటి ఏర్పరచి అందులో వుంచారు.

నిత్యమూ ఉదయాన్నే ఆ దంపతులిద్దరూ ఆపూజా గృహంలోపూజచేసిగానీ మరోపని మాచే వారు కాదు.